

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 5 మే 2025 పేజీలు 9


## గాజులరామారంలో
# పర్యటించిన ఎంపీ ఈటల

### రూ.2 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



కొంపల్లి, మేజర్‌న్యూస్‌ః కుత్బుల్లాపూర్ నియోజకవర్గలోని గాజులరామారం డివిజన్‌లో ఆదివారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పర్యటించారు. రూ. 2 కోట్ల వ్యయంతో పలు అభివృాఎద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరిరావులతో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు. ముందుగా ఉషోదయ కాలనీ ఫేజ్-2 పార్కులు, విఘ్నేశ్వర, సమగ్రత పార్కులు, ఉషోదయ కాలనీ ఫేజ్-1లో సీసీ రోడ్లు, షిరిడి హిల్స్ సాయి చిల్డ్రన్స్ పార్క్, బాలాజీ పార్క్, మహాదేవపురంలో పార్క్ లను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ పార్కులు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని, పార్కు లను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. డివిజన్ అభివృాఎద్దిలో ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు మిగతా 2లో

# అభివద్ధే లక్ష్యం

### బిఆర్ఎస్‌లో చేరిన యువత - కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

### నిరంతరం ప్రజల మధ్య ఉంటా - ప్రజల కోసమే పని చేస్తా : ఎమ్మెల్యే



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఫేస్ - 4 ముఖ ద్వారం వద్ద వనస్థలిపురం డివిజన్ భారాస పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమ కారులు దూసరి మధుగౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని కాంగ్రెస్, బిజెపి లకు చెందిన యువత ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో బారాస పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సంద౯్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పర్టీ మాయ మా టలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందనిన్నారు. మిగతా 2లో

### మాసబ్‌ట్యాంక్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోగల
## పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్ జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం మాసబ్‌ట్యాంక్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోఉన్న పరీక్ష కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థుల హాజరు,సి.సి. కెమెరాల నిర్వహణ,బయో మెట్రిక్ విధానం,జామర్,తాగునీటి ఏర్పాట్లు ,వికలాంగులకు క్రింది ఫ్లోర్‌లో పరీక్ష రాసే విధానంపై సెంటర్ సూపరింటెండెంట్‌ను అడిగి పూర్తి వివరాలను తెలుసుకున్నారు. జిల్లాలో నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసి పరీక్ష కేంద్రాల్లో పకడ్బందిగా తగిన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కేంద్రంలో 480 మంది అభ్యర్థులకుగాను 464 మంది పరీక్షకు హాజరు అయ్యారని16 మంది గైర్హాజార్ అయినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటర్ సూపరింటెండెంట్ డా. చంద్రశేఖర్,కె. హరికృష్ణ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండుటెండలో భారీ వర్షం..!

- హయత్ నగర్‌లో వింత వాతావరణం
- ఉదయం దారెత్తిస్తున్న ఎండలు... సాయంత్రం గాలిదుమారంతో కూడిన భారీ వర్షం
- పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం
- ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్న అధికారులు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః వింత వాతావరణంతో ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ప్రస్తుతం ఏ కాలం నడుస్తోందో కూడా ఎవరికీ అర్థం కాలేని పరిస్థితి. హయత్ నగర్ ప్రాంతంలో ఉదయం వేళల్లో ఎండలు ఠారెత్తిస్తుండగా, సాయంత్రం కాగానే గాలిదుమారంతో కూడిన భారీ వర్షాలు పడుతున్నాయి. గాలి వానతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నా, సమాచారం అందిన వెంటనే ఆ శాఖ అధికారులు సమస్యను పరిష్కరిస్తున్నారు.ఉదయం ఉడికి పోతోంది..ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్నగర్ ప్రాంతంలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం ఉక్కపోత, ఎండ వేడిమితో ఉడికిపోతోంది. 8 గంటల నుంచే భయపెట్టే ఎండలు ప్రారంభమవుతుండడంతో ఇక్కడి ప్రజలు పనుల నిమిత్తం కాస్త చల్లగా ఉన్న సమయంలోనే వెళ్తున్నారు. ఎండలు మండిపోతుండడంతో స్థానిక రోడ్లు మధ్యాహ్నం వరకు ఖాళీగా కనిపిస్తున్నాయి. ఉపశమనం కోసం..ఎండ వేడిమికి తట్టుకోలేక ప్రజలు ఉపశమనం కోసం వెతుకుతున్నారు. చల్లని ద్రవ పదార్థాలను తీసుకుంటున్నారు. మరోవైపు ఇదే సమయంలో చెరుకు రసం, ఇతర జ్యూస్ పదార్థాలు, ఐక్రీమ్ వ్యాపారాలు ఊపందుకున్నాయి. అంతేకాకుండా ఏసీలు, కూలర్లకు గిరాకీ పెరిగిపోయింది. హయత్ నగర్తో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లోని ఎలక్ట్రిక్ విక్రయ దుకాణాలు ఏసీ, కూలర్లు, ఫ్యాన్లు తీసుకుంటున్న కొనుగోలుదారులతో మిగతా 2లో

# గాజులరామారంలో పర్యటించిన ఎంపీ ఈటల

**మొదటి పేజీ తరువాయి :**

ఉంటాయని ఎంపీ, ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్ యాదవ్, ఉపాధ్యక్షుడు శేఖర్ ముదిరాజ్, కార్యదర్శి భరత్ సింహారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పులి బలరాం, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, , సీనియర్ నాయకులు చంద్ర శేఖర్, ఆంజనేయులు, శేఖర్ ముదిరాజ్, సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ



చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్, వహీద్, దూలప్ప, బోయిని మహేష్, శివ నాయక్, ప్రసాద్, మహదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, రంగా రావు, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రామచంద్ర రెడ్డి, ప్రవీణ్ కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను సుందరీకరించి ప్రజలకు అందించేందుకు తగు కృషి చేస్తున్నాం

## అన్ని చెరువులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం : పీఏసీ ఛైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : చెరువుల ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం మియపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు, గుర్నాథమ్ చెరువు, మక్తా మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువు, రామసముద్రం కుంట చెరువు, నాయనమ్మ కుంట చెరువుల సుందరీకరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఛైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. అనం తరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ది లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న చెరువుల సుందరీకరణ పనులు, చెరువు కట్ట బలోపేతం, వాకింగ్ ట్రాక్ వంటి పనులను చేపడుతామ న్నారు.చెరువులు కబ్జాలకు గురికాకుండా సంరక్షిస్తామన్నారు. మల్లిగవాడ్ ఫౌండేషన్ సేవలు అభినందనియమని అన్నారు. సమాజ హితం కోసం ఐటీ కంపెనీ ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయమని సాఫ్ట్ వేర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# లే అవుట్ ప్లాట్ల విక్రయంలో భారీ మోసం: బాధితులపై బెదిరింపులకు పాల్పడుతున్న డైరెక్టర్లు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల మండలం కుత్బుల్లాపూర్ గ్రామంలో లే అవుట్ ప్లాట్ల విక్రయంలో భారీ మోసం జరిగిందనీ, ఈ మోసానికి శివోమ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్లు మరియు డైరెక్టర్లు పాల్పడ్డారని శివోమ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కంబాలిపాటి హరిబాబు ఆరోపించారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన వివరాలు వెల్లడించారు. కుత్బుల్లాపూర్ సర్వే నంబర్లు 18, 19లో ఉన్న 3 ఎకరాలు 35 గుంటల భూమిలో కంపెనీ లే అవుట్ వేయగా, అందులోని 45 ప్లాట్లలో 40 ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ చేసినట్లు చెప్పారు. అయితే మిగిలిన 5 ప్లాట్లు జీహెచ్ఎంసీకి మార్టిగేజ్ చేయబడి ఉండగా, వాటిని కూడా అనేక మందికి విక్రయించి డబ్బులు తీసుకొని, రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేశారని తెలిపారు.మార్టిగేజ్ చేసిన ప్లాట్లను డైరెక్టర్లు ఇసుకపాట్ల సాంబమూర్తి, వీఎస్ఎన్ రాజు, పి. బోసు రాజు, చిలుకూరి నరేశ్లు వివిధ వ్యక్తులకు విక్రయించి మోసం చేశారని ఆరోపించారు. ప్లాట్లలో అభివృా ఎద్ధి పనులను పూర్తిచేయకుండా నిర్లక్ష్యం చేయడం, ముందే డబ్బులు తీసుకొని అదే ప్లాట్లను మరొకరికి విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు.ఈ ఏడాది మార్చిలో ప్రహరీగోడలను జేసీబీలతో కూల్చివేయడంతో రూ. 10 లక్షల నష్టం జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనపై బాధితులు పోలీసులకు




ఫిర్యాదు చేయగా, ఎఫ్ఐఆర్ నంబర్ 760/2025 కింద కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నప్పటికీ, నిందితుల్లో ఒకరైన సాంబమూర్తి బాధితులపై బెదిరింపులకు దిగుతున్నారని, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని చెప్పారు.ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకొని, మోసపోయిన కొనుగోలు దారులకు న్యాయం చేయాలని కంబాలిపాటి హరిబాబు డిమాండ్ చేశారు.

# ఆరోగ్యకరమైన జీవితానికి పార్కులు చాలా ముఖ్యం : ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆహ్లాదభరితమైన వాతావరణానికి, ఆరోగ్యకరమైన జీవితానికి పార్కులు ఎంతో అవసరమని, పార్కు చెట్టు పచ్చని మొక్కలు నాటి ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని, మానవ మనుగడకు మొక్కలే ఆధారమని, వర్షాలు కురిసేందుకు చెట్లు ఎంతో దోహదపడతాయని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 125 గాజులరామారం పరిధి ఉషోదయ కాలనీ ఫేజ్ 2 లో దాదాపు 80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన విఘ్నేశ్వర పార్క్ , సమగ్ర పార్క్ లను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు పార్కులను అభివృాఎద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆహ్లాదం పంచేలా పార్కును అన్ని విధాల అభివృాఎద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి,



చెట్ల వెంకటేష్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్, వహీద్, దూలప్ప, బోయిని మహేష్, శివ నాయక్, ప్రసాద్, ఉషోదయ కాలనీ ఫేజ్ – 2 అధ్యక్షులు పి. పీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి రవికాంత్, కోశాధికారి వినోద్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కుమార స్వామి సభ్యులు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివద్దే లక్ష్యం



**మొదటి పేజీ తరువాయి :**పోరాడి సాధించకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు ఎప్పెడు కరెంటు పోతుందో తెలియని పరిస్థితి ఉందని, నీటి ఎద్దడి తీవ్రమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చక యువత బిఆర్ఎస్‌లో చేరడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో బారాస అధికారంలోకి రావాలనే కోరిక ప్రజల్లో పెరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీల నాయకులు వారి యొక్క సంస్కారాన్ని మరిచిపోయి మాట్లాడుతున్నారని, ఓపికితో చూస్తున్నామని, మాతో అభివృద్ధి విషయంలో పోటీ పడాలని కానీ, రాజకీయం చేయొద్దని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉన్న పార్కులు, స్విమ్మింగ్ పూల్స్ ఎక్కడా లేవని, ఇవన్ని ఊరికే రాలేదని, అట్టి పనుల్లో అధికారులతో పలు ధఫాలుగా చర్చలు జరిపి సఫలీకృతం కావడం జరిగిందని గుర్తు చేశారు. అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రజలు అప్పగించిన బాధ్యతకు న్యాయం చేసే విధంగా నిరంతరం ప్రజల్లో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, గడ్డం మల్లేష్‌గౌడ్, చాపల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్‌రాజ్, మిట్టా రామ్మోహన్, పార్టీలో చేరిన వారిలో పులి వేణు, యాదగిరి, సుమన్‌రెడ్డి, హరినాయుడు, చంద్రశేఖర్, పూర్ణగౌడ్, శ్రీధర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# మండుటెండలో భారీ వర్షం..!

**మొదటి పేజీ తరువాయి :** కిటకిటలా గాలి దుమారంతో కూడిన అకాల వర్షాలు..గత కొన్ని రోజులుగా ఎండలు మండిపోతుండగా శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా గాలిదుమారంతో కూడిన అకాల వర్షం గంటపాటు పడడంతో అంతా అతలాకులమయ్యిందనే చెప్పాలి. రోడ్లపై చెట్లు నేలకొరిగాయి. పలుచోట్ల కరెంట్ వైర్లు ఒకదానికొకటి తగలడంతో విద్యుత్కు అంతరాయం కలిగింది. పలు రహదారులపై నుంచి వరద నీరు ప్రవహించింది. మట్టి రోడ్లు బురదమయంగా మారడంతో రాకపోకలు సాగించడానికి వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ శాఖ అధికారులు సమాచారం అందిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు. మరోవైపు గాలిదుమారానికి రోడ్లపై పడ్డ చెట్ల కొమ్మలను జీహెచ్ ఎంసీ సిబ్బంది తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూశారు.

# సగర భగీరథ మహర్షి జయంతి 2025



రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ : తెలంగాణ సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, సగర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికృాఎష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, సగర ఆత్మగౌరవ భావన వెల్ఫేర్ ట్రస్ట్ ఛైర్మన్ అస్కాని మారుతి సగర, యాదాద్రి అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కేపీ రాములు సగర, రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ చీర శ్రీనివాసులు సగర, బీసీ కుల సంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారపు గణేశా చారి, బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజ్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బర్ల మనీ మంజూరు సగర, సగర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తంగడపల్లి పల్లవి సగర, ప్రధాన కార్యదర్శి అత్తినారవు విజయలక్ష్మి సగర, కోశాధికారి సుర జయమ్మ సగర, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సగర, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సందుపట్ల సాయి గణేష్ సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, గౌరవాధ్యక్షులు వస్కానీ వెంకట స్వామి సగర, ప్రధాన కార్యదర్శి వెంకట రాములు సగర, కోశాధికారి రామస్వామి సగర తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాల దందా....

▶▶ అందిన కాడికి దండుకుంటున్న అవినీతి అధికారులు ▶▶ అడగడుగునా అక్రమం... అడిగేవారేరి...? ▶▶ అందాల్సినవి అందితే అన్ని సక్రమమే. ▶▶ లంచం ఇవ్వకుంటే ఫిర్యాదు చేయించేది వాళ్లే... సంధి చేసేది వాళ్లే... ▶▶ అక్రమ నిర్మాణాలపై వార్తలు వ్రాయించేది వాళ్లే... సొమ్ము చేసుకుంటుంది వాళ్లే. ▶▶ పత్రికల్లో వార్తలు వస్తే చాలు అందిన కాడికి దండుకుంటున్న అధికారులు ▶▶ సెక్షన్ అవినీతిఅధికారులే అనధికార వ్యక్తులతో అక్రమ వసూళ్లు. ▶▶ సూత్ర దారులుగా సెక్షన్ అధికారులు అమలు పరిచేది మాత్రం అనధికార వ్యక్తులే ▶▶ తమ చేతికి మట్టి అంటకుండా అక్రమ సంపాదన ▶▶ ఈ అవకాశాన్ని తమకు అనుకూలంగా సొమ్ము చేసుకుంటున్న అనధికార వ్యక్తులు. మొద్దు నిద్రలో ఉన్నతాధికారులు

**అక్రమ నిర్మాణాలను అరికట్టాలని చెరువులను పరిరక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి చర్యలు తీసుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు రావడం లేదనేది జనమెరిగిన సత్యం. క్షేత్రస్థాయిలో అధికారుల సమన్వయ లోపంతో అవినీతి అధికారులకు ఆడింది ఆట పాడింది పాటగా అక్రమ సంపాదన కు అవకాశంగా మారిందనడంలో సందేహం లేదు.**


రామ్ నరేష్ నగర్ లో ప్లాట్ నెంబర్ 3 ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణం


ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ సరస్వతీ శిశు మందిర్ దగ్గర

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ లో పరిధిలో అక్రమ నిర్మాణాల దంద యథేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకుని అధికారే కరువయ్యాడు. అక్రమ నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో టౌన్ ప్లానింగ్ విభాగంలోని సెక్షన్ అధికారి వసూళ్ల దందాకు తెరలేపి అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో అక్రమ నిర్మాణాలకు కూకట్ పల్లిలో ప్రస్తుతం తేరపడేటట్లు కనిపించడం లేదని తెలుస్తోంది. అక్రమ నిర్మాణాలపై పలు వార్త పత్రికలో వచ్చిన కథనాలతో సంబంధిత అవినీతి అధికారులు వాటిని అడ్డం పెట్టుకొని అక్రమ నిర్మాణదారుల నుండి పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారే..

కాని చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అవినీతి అధికారుల వల్ల జిహెచ్ఎంసికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందిస్తేగాని ఈ అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టే పడే అవకాశాలు కనిపించడం లేదని పలువురు స్థానికులు వాపోతున్నారు.

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని 6 డివిజన్ లలో జోరుగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. సర్కిల్ టౌన్ ప్లానింగ్ కార్యాలయం నుండి తీసుకుంటున్న అనుమతులు ఒకల నిర్మాణాలు మరోలా చేపడుతున్నారు. అవినీతి అధికారులకు కావాల్సింది అందిస్తే... ఆ పక్క కూడా రారని స్థానికులు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. సర్కిల్లో ఎక్కువ శాతం అనుమతులు తీసుకోకుండానే నిర్మాణాలు సాగు తుం డడంతో జిహెచ్ఎంసి ఖజానాకు గండి పడు తోందని, అధికారులు అక్రమ నిర్మాణాలను పరోక్షంగా ప్రోత్స హిస్తున్నారనే వాదన ప్రజల్లో బలంగా ఉంది.

టౌన్ ప్లానింగ్ లో , సెక్షన్ అధికారి సూత్రధారులు

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని 6 డివిజన్ లలో కొనసాగుతున్న ఆక్రమ నిర్మాణాలపై డిసి, ఏసీపీల పర్యవేక్షణ చేయడం లేదనే ఆ ం ో ఎ ౕ ఐ ల ు గుప్పుమంటున్నాయి. అక్రమ నిర్మాణాల వద్ద


సంగీత నగర్ లో అక్రమంగా నిర్మిస్తున్న భవనం


OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION TG-bPASS

WORK COMMENCEMENT LETTER
(COMMENCEMENT OF THE BUILDING PERMISSION as per GHMC TG-bPASS Act)

To,

Sri. 1.YELAGAPURI MARUTHI DEVI
2.YELAGAPURI ROHIT RAO
W/o YELAGAPURI SREENIVASA RAO
HNO:12-6-2/241/301, VENKATESWARAS VAISHNAVI RESIDENCY, VIVEK NAGAR, KUKATPALLY, HYDERABAD-500072.T.G TELANGANA.

| | |
|---|---|
| Letter No | 415224/GHMC/11836/2024 |
| Date | 08-08-2024 |

Dear Sir/Madam,

Sub: GREATER HYDERABAD MUNICIPAL CORPORATION -Proposed construction of Individual Residential Building on Plot No/House No: PLOT NO:50 PART/HNO:4-35-559/1 (OLD NO:4-35-559/1 PART),, Street/Road: BALA KRISHNA NAGAR, Locality: BALA KRISHNA NAGAR,KUKATPALLY, Survey No: 499, Kukatpally(V), Kukatpally Circle 24, Kukatpally Zone, Kukatpally(M), GHMC, Medchal - Malkajgiri(Dist) Post Verification Completed - Permission letter for work Commencement - Reg.

Ref:
1. Your Building Application File No : 415224/GHMC/11836/2024 dated: 08-07-2024.
2. Post verification dt 08-08-2024.
3. This Office show cause Notice vide No 415224/GHMC/11836/2024 dt 26-07-2024.

With reference to subject cited, it is to inform that You have obtained building permission for construction of Stilt For Parking + 3 Upper Floor In Plot No/House No: PLOT NO:50 PART/HNO:4-35-559/1 (OLD NO:4-35-559/1 PART),, Street/Road: BALA KRISHNA NAGAR, Locality: BALA KRISHNA NAGAR,KUKATPALLY, Survey No: 499, Kukatpally(V), Kukatpally Circle 24, Kukatpally Zone, Kukatpally(M), GHMC, Medchal - Malkajgiri(Dist), Instant Approval based on the self certification submitted by you and this authority has conducted the Post verification as per GHMC TG-bPASS Act. and it is observed that the permission obtained by you is found correct and you can proceed with the construction.

- If the abutting road width is less than 30 feet (9.00 Mts.), 15 feet (4.5 Mts.) from the center of the existing road has to be left for road widening in addition to front setback as per rule 4 (a) of G.O. Ms. No. 168 MA dt:07-04-2012 or required area affected under Master Plan road.
- The built up area shall be limited to the remaining area after leaving the road affected area and all sides setbacks.

అనాధికారి వ్యక్తులు హడావిడి చేసి అధికారులను ప్రసన్నం చేసుకోవాలని, లేకుంటే కూల్చివేతలు తప్పవంటూ హెచ్చరికలు చేస్తుండటంతో అక్రమ నిర్మాణదారులు బెంబేలెత్తి అనాధికారి వ్యక్తుల ద్వారా సెక్షన్ అధికారులను ప్రసన్నం చేసుకున్నట్లు తెలుస్తుంది. కూకట్ పల్లి సర్కిల్ లో అనుమతి పొందిన నిర్మాణాల కంటే అక్రమ నిర్మాణాల సంఖ్య పది రేట్లు అధికంగా ఉన్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపం, ఒకవేళ తెలిసిన పట్టించకపోవడంతో సెక్షన్ అధికారి ఆడిందే ఆట పాడిందే పాటగా తయారవుతో%శీ%ది. అక్రమ నిర్మాణాలను యథేచ్ఛగా ప్రోత్సహిస్తున్న అవినీతి అధికారుల కారణంగా జిహెచ్ఎంసి ఖజానాకు భారీ గండి పడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యం.

సెక్షన్ అవినీతిఅధికారులే అనధికార వ్యక్తులతో అక్రమ వసూళ్లు

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో సెక్షన్ అధికారి అనధికారికంగా అక్రమ వసూళ్ల కోసం కొందరు వ్యక్తులను నియమించుకుంటునట్లు తెలుస్తోంది. తమ చేతికి మట్టి అంటకుండా అక్రమ నిర్మాణాల వద్ద వసూలుకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఒకవేళ అవినీతి అధికారిపై ఎవరైనా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే తమకు సంబంధం లేదని తప్పించుకోవడానికి ఇది ఒక అవకాశంగా ఉంటుందని అవినీతి అధికారుల ఆలోచన. కానీ అధికారులు నియమించుకున్న అనధికార వ్యక్తులు
ఈ అవకాశాన్ని తమకు అనుకూలంగా సొమ్ము చేసుకుంటున్న తెలుస్తుంది. అటు అవినీతి అధికారులకు ఇటు అక్రమ నిర్మాణదారులకు వారధిగా నిలుస్తూ వాళ్లు సైతం తమకు అందిన కాడికి దండుకుంటున్నట్లు సమాచారం.

కూకట్ పల్లి సర్కిల్ లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ప్రాంతాలు ఇవే


బాలకృష్ణ నగర్ లో ప్లాట్ నెంబర్ 50, 51 క్లబ్ చేసి కడుతున్న నిర్మాణం


ఆల్విన్ కాలనీ ఫేస్ 2.. నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ లోని రామ్ నరేష్ నగర్, అడ్డగుట్ట, అల్లాపూర్ సొసైటీ, మిత్ర హిల్స్, హెచ్ఎంటి శాతవాహనగర్, జయ నగర్ కాలనీ, విజయనగర్ కాలనీ, ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఆల్విన్ కాలనీ, ధరణి నగర్, సాయి నగర్ వేస్ట్, చక్రధర్ కాలనీ, తులసి నగర్, భూదేవి హిల్స్, వివేకానంద నగర్ డివిజన్ లోని వివేకానంద నగర్, ఏఎస్ రాజు నగర్, కమల ప్రసన్న నగర్, మాధవరం కాలనీ, వెంకటేశ్వర నగర్, దీనబంధు కాలనీ, బాగ్ అమీర్, కూకట్ పల్లి డివిజన్ లోని బాలకృష్ణ నగర్, కూకట్ పల్లి, రామయ్య నగర్, వెంకట్రావు కాలనీ, విజ్ఞాన్ పూర్ కాలనీ, మైత్రి నగర్, సంగీత నగర్, బాలానగర్ డివిజన్ లో ప్రశాంతి నగర్, వినాయక నగర్, సాయి నగర్, ఫిరోజ్ గూడా, రాజు కాలనీ, రాజీవ్ గాంధీ నగర్ బోయిన్పల్లి డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ, హస్మత్ పెట్, ఓల్డ్ బోయిన్ పల్లి తదితర ప్రాంతాల్లో యథేచ్ఛగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ స్పందించి కూకట్ పల్లి సర్కిల్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి స్థానికంగా సాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపి అవినీతి అధికారులకు చెక్ పెట్టాలనే స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


కూకట్ పల్లి రాజ్ రావుస్ స్కూల్ సమీపంలో నిర్మిస్తున్న నిర్మాణం

# రాజీవ్ గృహకల్పలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లో దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తున్న ట్లు కార్పొరేటర్ రాగం తెలిపారు. సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆదివారం రాజీవ్ గృాఎహకల్పలో పాదయాత్ర నిర్వహించారు. రాజీవ్ గృాఎహకల్పలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులను స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించే దిశగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నేరుగా మార్నింగ్ వాక్ లో భాగంగా పాదయాత్ర చేపట్టారు. రాజీవ్ గృాఎహకల్ప పరిసర ప్రాంతాల్లో విస్తృాఎతంగా పర్యటించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నెలకొన్న పలు సమస్యలు కార్పొరేటర్ దృాఎష్టికి తీసుకు రావడంతో వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గోపి చెరువులో ప్రధాన నాలా పనులు మధ్యలో నిలిపివేసిన కారణంగా కార్పొరేటర్ సందర్శించి హైడ్రా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, గోపి చెరువులో ఉన్న మురికి నీటిని తొలిగించమని ఆదేశించారు. తద్వారా డ్రైనేజీ నీరు చెరువులో నిలువకుండ ఉంటుందని, డ్రైనేజీ నీటి వల్ల చెరువులో గుర్రపు డెక్క పేరుకుపోయిందని, దోమల బారి నుండి ఉపశమనవుతుందని, శాశ్వతంగా సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఎఈ భాస్కర్, పాపిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ బద్దం కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్, సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, బసవయ్య, కుటుంబరావు, యోగేశ్వరరావు, షఫీ,



నర్సింలు, సారయ్య గౌడ్, మహేందర్, కుమార్, కొండల్ రెడ్డి, రవీందర్, మల్లికార్జున, శివ, గోపాల్, నారాయణ, కమలాకర్, బాబ్జి, శాంతారావు, రాములు, మహిళలు సుజాత, కుమారి, సుధారాణి, లక్ష్మి, జయ, జయలక్ష్మి, సునీత, ఛాయదేవి, సౌజన్య, సత్యవతి, గౌసియా స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ స్టేడియంలో ముగిసిన తెలంగాణ ఓపెన్ ప్రైజ్ మనీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

## పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పీజేఆర్ స్టేడియంలో అథ్లెటిక్స్ ఎన్ఐఎస్ ఆర్గనైజర్ ప్రెసిడెంట్ ఏం వి ప్రసాద్ ఆధ్వర్యంలో ముద్దనాస్ తెలం గాణ ఓపెన్ ప్రైజ్ మనీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది ఈ ముగింపు వేడుకలకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజేతలు రన్నరప్లకు ఆయన బహుమతిని పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అన్ని క్రీడలకు, క్రీడాకారులకు ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని క్రీడాకారులకు తగిన సదుపాయాలు ఉన్నాయని అన్నారు.విద్య, క్రీడల అభివృాఎద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృాఎషి చేస్తుందని అన్నారు. ఈ ముగింపు వేడుకల్లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నరేందర్ బల్లా,క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్ : కొలన్ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన విద్య అభ్యసించడం ద్వారానే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నిజాంపేట్ నివాసులు నరసింహ యాదవ్ కుమార్ కుమార్తె డింపుల్ యాదవ్ ఎస్ ఎస్ సి ఎగ్జామినేషన్లో క్లాస్ ఫస్ట్ వచ్చినందున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డిని వారు శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు సుధారాణి, హేమంత్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ :గోవు రక్షణకు మద్దతుగా విశ్వ హిందూ మహా సంఘ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్లో జరిగిన 'గో మహా హారతి' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షుడు వైభవ్ సూర్య, కార్యదర్శి డాక్టర్ సమత నేతృాఎత్వంలో నిర్వహించారు పబ్లిక్ గార్డెన్ ఆవరణలో గో వాక్ ప్రారంభమైంది. ఈ వాక్లో బుల్లితెర నటులు ప్రభాకర్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గో హోమం నిర్వహించగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు ఆర్. కృాఎష్ణయ్య హాజరై గోమాతకు ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోవులను జాతీయ ప్రాణిగా గుర్తించాలన్న డిమాండ్ న్యాయమైనది. గోవు రక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత. అక్రమంగా గోవులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇందుకు సంబంధించిన విషయాన్ని త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీతో చర్చించి, రాజ్యసభలో ప్రస్తావిస్తాను, అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆధ్యాత్మిక సంగీతంతో కీర్తనలు ఆలపించిన ఉమా భైరవి, గోమాతను రక్షించాలన్న సందేశంతో నృాఎత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విశ్వ హిందూ మహాసంఘ జాతీయ కన్వీనర్ మహంతి ముఖేష్ నాథ్, కో కన్వీనర్ లక్ష్మి, గ్లోబల్ హిందూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ చౌహాన్, దైవజ్ఞ శర్మ, డాక్టర్ సమత తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి





హయత్ నగర్, మేజర్ న్యూస్: భారత మాజీ ఒక ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహాలకు, చిత్రపటాలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎల్ బి నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్, పిసిసి మాజీ కార్యదర్శి, ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి పాల్గొని బాబు జగజ్జీవన్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి, లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీధర్ గౌడ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, నాయకులు తులసి శ్రీనివాస్, వెంకట్రామి రెడ్డి, ఆడాల రమేష్, జహంగీర్ బాబు గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, శ్రీధర్, స్వామి, అరుణ్, యాదయ్య, యాదగిరి తదితరులున్నారు.

# గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ ; పబ్లిక్ గార్డెన్ లో విశ్వ హిందు మహా సంఘ తెలంగాణ విభాగం ఆధ్వర్యం లో రాష్ట్ర అధ్యక్షుడు వైభవ్ సూర్య , కార్యదర్శి డాక్టర్ సమత ఆధ్వర్యంలో గో మహా హారతి కార్యక్రమం ఘనంగా ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగింది. ఉదయం పబ్లిక్ గార్డెన్ ఆవరణలో గో వాక్ నిర్వహించారు. ఈ వాక్ లో పలువురు బుల్లితెర నటులు ప్రభాకర్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గో హోమం నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఆర్ కృాఎష్ణయ్య పాల్గొని గోవులకు ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నది గోవులను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలను తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని ఆ దిశగా తన వంతు బాధ్యతగా మోడీతో చర్చించి రాజ్యసభలో మాట్లాడుతానని అన్నాడు. ఆధ్యాత్మిక పాటలతో అహుతులను అలరించిన కీర్తన ఉమా భైరవి.గో మాత ను బ్రతికించాలంటూ నృాఎత్య ప్రదర్శన లు జరిగాయి.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ మహాసంగ జాతీయ కన్వీనర్ మహంతి ముఖేష్ నాథ్, కో కన్వీనర్ లక్ష్మి, డాక్టర్ సమత, గ్లోబల్ హిందూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ చౌహాన్ దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

## -ప్రత్యేక పూజకు హజరైన ఎమ్మెల్యే, కార్పొరేటర్







మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీనరసింహస్వామినగర్ నల్ల పోచమ్మ, మహంకాళి, ఎల్లమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం ముగిసింది. గత మూడు రోజులుగా కొనసాగుతున్న అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం చివరి రోజు కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ..నల్ల పోచమ్మ, మహంకాళి ఎల్లమ్మ అమ్మవార్ల దయతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం అంతటా విస్తారంగా వర్షాలు కురిసి పాడి పంటలతో సస్య శ్యామలంగా ఉండాలని కోరుకుంటునని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గోపాల్ నగర్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి నగేష్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాండు రంగన్, సత్యనారాయణ, సాధుపరమేష్, శ్యామ్ గౌడ్, రాజ మల్లేష్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు వెంకన్న, సిద్ధి రాము లు, హేమంత్ పటేల్,కిట్టు,నర్సింగ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# దంచికొట్టిన వాన...ఇళ్ళ ముంగిటే వరద నీరు



కాప్రా, మేజర్ న్యూస్: శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి కాప్రా సర్కిల్ పరిధిలోని పలు కాలనీ లు జలమయమయ్యాయి.ముఖ్యంగా కృష్ణా రెడ్డి నగర్ కాలనీ ఈ వర్షానికి నీట మునిగిన కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దాదాపు గంటపాటు ఏకదాటిగా ఈదురు గాలులతో వర్షం పడటంతో వరదతో పాటు డ్రైనేజీ నీరు ఇళ్ళ ముంగిట చేరడంతో స్థానిక ప్రజలు ఉక్కిరి బిక్కిరయ్యారు. భరించ లేని దుర్వాసన, ఇళ్ళ ముంగిట నిలిచిన మురుగు నీరు కారణంగా స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురైనారు. దుర్వాసన మధ్యనే కాలనీ ప్రజలు గడిపారు. భవిష్యత్ లో ఇలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్: డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ భరత్ నగర్ కు చెందిన తలకొండ కుమార్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి డబ్బు, కొన్ని వస్తువులు ఎత్తుకెళ్లారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం బాధితుడి ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పారు. వెంటనే ఏసీపీ, సీఐతో మాట్లాడి దొంగలను త్వరగా పట్టుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకు లు రాజు, మణెమ్మ, లక్ష్మి నారాయణ పటేల్, ఆనంద్ చారి, యాకయ్య, రాజిరెడ్డి , ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త గ్రేటర్ హైదరాబాద్ టిపిసిసి ఉపాధ్యక్షుడు నాగులూరి సాయిబాబా జన్మదిన సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు, అభిమానులు తన నివాసంలో కలసి సాయిబాబాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బి.సి.వెల్ఫేర్ ఉప సంచాలకులు జి. ఆశన్న




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః మహర్షి భగీరథ జయంతిని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కలెక్టరేట్లో మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బి.సి. వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జి. ఆశన్న విచ్చేసి,మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరంఆయన మాట్లాడుతూ మహర్షి భగీరథుడు గంగా మాతను దివినుంచి భువికి తీసుకువచ్చిన ధీక్షాశాలి అని,ఇట్టి స్ఫూర్తిని అందరం ఏంతటి కార్యదీక్షనైన తపోదీక్షతో జయించవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి నార్త్ సింగ్,ఏ.బి.సి.డి.లు నరసింహులు,కృష్ణమాచారి,శ్రీనివాసు,సిబ్బంది ప్రవీణ్కుమార్, శ్రీధర్,వినయ్ గజానంద్,మల్లేష్,నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ డి.హెచ్.అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సి.ఈ.ఓ. ఎస్. సంగీత సత్యనారాయణకు అభినందనలు



అబిడ్స్జోన్ ఇన్ఛార్జ్,మేజర్న్యూస్ః ఆరోగ్యశ్రీ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ నూతన సి.ఈ.ఓ.గా ఎస్. సంగీత సత్యనారాయణ పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవికుమార్ ప్రత్యేకంగా ఆసుపత్రి సిబ్బందితో మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తమ ఆసుపత్రిని సందర్శించి,ఆరోగ్యశ్రీ కింద ఏన్ని కేసులు చేపట్టామో, ఏంతవరకు ఆరోగ్యశ్రీద్వారా రోగులు తగిన ప్రయోజనం పొందుతున్నారో తెలుసుకోవాలన్నారు. తమ ఆసుపత్రికూడ గాంధీ,ఉస్మానియా ఆసుపత్రికి సమానంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. తమ ఆసుపత్రిలో సెంటర్ ఆఫ్ ఏక్సలెన్స్ ఫర్ అనే చికిత్స ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని, ఇలాంటి చికిత్సను ఇతర రాష్ట్రాల్లోను ప్రారంభిస్తే ఎంతో బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# బీద ప్రజలసంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి

## మలక్పేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ బాబు శ్రీనివాస్



మలక్పేట్,మేజర్ న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 18 గంటలు ప్రజల కోసం కష్టపడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని, వచ్చే శాసనసభ ఎన్నికలలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాబు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఓల్డ్ మలక్పేట్ డివిజన్ లోని పలు ప్రాంతాలలోని లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని బాబు శ్రీనివాస్ గారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేస్తుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్, మలక్పేట్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు ఆకుల రాజులు, నరేందర్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సామూహిక ఉపనయనాలు..




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కామాక్షి బ్రాహ్మణ సంఘం నిజాంపేట్ ఆధ్వర్యంలో హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ సెవెన్ హిల్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సామూహిక ఉపనయనాలను నిర్వహించారు .ఆయా ప్రాంతాలకు చెందిన 9 మంది ఓటుకులకు శాస్త్రవేత్తంగా వేద పండితులు దుర్గా చరణ్ ఉపనయన సంస్కార క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మారేపల్లి భువనేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రముఖ కవి , రచయిత పుట్టమురాజు రామచంద్ర మూర్తి మాట్లాడుతూ హిందూ ధర్మనికి నానాటికి ఎంతో గౌరవం సమాజంలో పెంపొందుతోందన్నారు .సంస్కృతి, ధర్మాన్ని పరిరక్షించడంలో అందరూ సమైక్యంగా ముందుకు తాగాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గరినెపూడి రాధాకృష్ణ మూర్తి ,ప్రముఖ సినీ నటులు సుబ్బరాయ్ శర్మ ,రామా వివేకానంద, డాక్టర్ కావూరి శ్రీనివాస శర్మ లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఘంటసాల సంగీత సాధనాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి గీతాల ఆలపన ఆహుతలను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో సుధాకర్ ,నరసింహారావు ,శ్రీనివాస్ , కరుణాకర్, మాణిక్యాలరావు ,శంకర్ ,రామారావు లక్ష్మీనారాయణ ,వెంకటరమణి, కళ్యాణి, పార్వతి, బాల పరమేశ్వరి, పద్మావతి ,, కళ్యాణి ,జయశ్రీ ,అనిత ,ఛాయాదేవి, గౌరీ, పి ఆర్ కె మూర్తి కులకర్ణి రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: యాఖుత్ పుర నియోజకవర్గంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఐఎస్ సదన్ డివిజన్ లోని సింగరేణి కాలనీ ప్రాంతంలో నివాసముండే లబ్దిదారుని ఇంటికి వెళ్లి, ఆయనతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, ఐఎస్ సదన్ డివిజన్ అధ్యక్షుడు నగరి దాస్,ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎన్ శంకర్ నాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శశి యాదవ్ గడ్డి అనరం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గణేష్ నాయక్ టీపీసీసీ నాయకులు జగన్ యాదవ్, శంకర్ నాయక్ రమేష్ నాయక్ సంతోష్ నగర్ డివిజన్ నాయకులు గాన్ని భాయ్ కుర్మాగూడ డివిజన్ నాయకులు సురేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పథకం పథకం కాదు, పేదోడికి ఇది నిజమైన వరం. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని వేలాది మంది పేదవారి జీవితాల్లో వెలుగులు నిండుకున్నాయని, అని అన్నారు. ప్రజలతో కలిసిమెలిసి ఉండాలనే ఉద్దేశంతో సహపంక్తి భోజనం చేసినట్లు తెలిపారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం అని నాయకులు పేర్కొన్నారు. ఇటువంటి పథకాల అమలులో పారదర్శకత పాటించాలి, మరింత మందికి ఇది లభించేలా చూడాలని కోరారు.

# ఆంజనేయ స్వామి దయతో ప్రజలు సంతోషంగా ఉండాలి

## –బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి, మేజర్న్యూస్ః ఆయువును, ఆరోగ్యాన్ని పెంచే సంజీవని ఆంజనేయస్వామి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కోరుకున్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరి కాలనీలో నిర్వహించిన సంజీవని ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయువును, ఆరోగ్యాన్ని పెంపొందించే సంజీవని ఆంజనేయ స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కిరణ్, చింతల దేవేందర్, లక్ష్మణ్, జీవన్ రెడ్డి, జయభేరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గిరిబాబు,



వాసుదేవ రెడ్డి, సాగర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మన్మోహన్ పాండే, శేఖర్, సీతారామ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈసీ నగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి



కాప్రా,మేజర్ న్యూస్:చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీ నగర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పైకప్పులు ఏర్పాటుచేయాలని ఈసీ నగర్ కాలనీ ఈసీఐఎల్ ఇసీహెచ్ బీ ఎస్ లిమిటెడ్ అధ్యక్షులు బి. శ్రవణ్ కుమార్ గౌడ్, కార్యదర్శి ఎం. జగ్గా రాజు కోరారు. ఆదివారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని మర్యాద పూర్వకంగా కలిసి కాలనీ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ నివాసుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సమస్యల పరిష్కారానికి నా వంతు కృౄషి చేస్తానని ఆమె ఇచ్చారు.కాలని వాసుల సమస్యలపై కార్పొరేటర్ సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సమస్యల పరిష్కారానికి నా వంతు కృౄషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్ యాదవ్, బోడిగే ప్రభు గౌడ్, రఘుగౌడ్, భాను చందర్ తదితరులు పాలుగోన్నారు

# బస్తీ సమస్యలపై దృష్టి సారించండి... రాజకీయాలు కాదు

## మహాత్మానగర్ ప్రజల డిమాండ్

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. బస్తీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేయకుండా స్థానిక నేతలు ఒక్కరిపై ఒక్కరు కక్ష సాదింపు చర్యలతో బస్తీ అభివృద్ధిని భ్రష్టు పట్టిస్తున్నారని ఎస్పీఆర్‌హిల్స్‌లోని మహాత్మానగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి చర్చించిన అనంతరం వారు మాట్లాడుతూ బస్తీ నాయకులే స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఒక్క మహాత్మానగర్‌లో చూస్తున్నాము. గతంలో నాయకులుగా చెలామణి అయిన వారు, ప్రస్థుతం ఉన్న బస్తీ నాయకుని మధ్య నెలకొన్న ఆధిపత్య పోరు నేడు మాకు అనేక సమస్యలు తెచ్చి పెడుతున్నాయని దుయ్యబట్టారు. ఈ సమస్యలపై చర్చించాలని గత రెండు ఆదివారాలు సమావేశం ఏర్పాటు చేసినా ఇరువురు రాకపోవడం బస్తీ ప్రజలపై వారికి ఉన్న నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుంది. ప్రశ్నించిన వారిపై తప్పుడు సమాచారంతో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదులు చేయడం పోలీసులు సైతం మా వాదన వినకుండా వారికి వంత పాడడం



లాంటి సంఘటనలు బస్తీ ప్రజలను ఆవేదనకు గురి చేస్తున్నాయి. బస్తీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయు వారు మాకు నాయకు నిగా ఉండాలని మేమంతా కోరుకుంటున్నాము. రాబోవు ఆదివారం తిరిగి సమావేశం ఏర్పాటు చేసి తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, శ్రీశైలం, రాజేష్ , నర్సింహా, వెంకటేష్ , ప్రభాకర్, కేశమ్మ, అలివేలు, సీతమ్మ , బస్తీ వాసులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చీఫ్ సెక్రటరీని కలిసి లక్ష్మణ ముదిరాజ్



అమీర్ పేట,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృౄష్ణ రావును టీపీసీసీ నాయకుడు భీమ లక్ష్మణ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ఆయనకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రామకృౄష్ణ రావు అందించిన సేవలను కొనియాడారు. చీఫ్ సెక్రటరీగా రాష్ట్రాన్ని అభివృౄద్ధి పథంలో నడిపిస్తారని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# సీఐకి అభినందనలు



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. మధురానగర్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓగా తన బాధ్యతలు స్వీకరించిన యండి. షాకిర్ అలీకి ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నేతలు అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి, సికింద్రాబాద్ డీసీసీ మైనార్టీ విభాగం చైర్మన్ మోసిన్ ఖురేషి , సికింద్రాబాద్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎర్రకృష్ణ కుమార్ పీఎస్‌లో ఆదివారం ఎస్‌హెచ్‌ఓను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వారితో పాటు స్థానిక కాంగ్రేస్ పార్టీ నేతలు ఆజమ్, అబ్బాస్, ఏ.యాదగిరి యాదవ్, ఆకాష్ , హరికృష్ణ , శ్రీనివాస్ ఉన్నారు.

## ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా.. ట్రాఫిక్ మళ్ళింపు



GOVERNMENT OF TELANGANA
POLICE DEPARTMENT

Office of the Commissioner of Police, Rachakonda.

Rc.No.M4/Notification/RCK/172/2025

NOTIFICATION

In exercise of powers conferred upon me under section 21 clause (1) & (b) of the Hyderabad City Police Act, 1348 Fasli I, G. Sudheer Babu, IPS., Commissioner of Police Rachakonda, do hereby notify the information for the public in general in order to maintain smooth flow of traffic, prevent danger and inconvenience to the public. The traffic diversions are imposed on the movement of traffic in the limits of Uppal Traffic PS in view of IPL-2025 which is scheduled to be held on 05.05.2025 from 19:30 hrs at Rajiv Gandhi International Cricket Stadium, Uppal, Medchal - Malkajgiri District. The details of traffic restrictions, diversions are as follows:

1) Categories of Heavy Vehicles for which diversions will be made are Lorry, Dumper, Earth Movers, water tankers, RMC Truck and all other types of trucks.
2) The traffic will be diverted on 05.05.2025 from 16:00 Hrs to 23:50 hrs in view of IPL Match Between (SUNRISERS Hyderabad VS DELHI CAPITALS).
3) The Routes of diversions are as follows:

| S.No | Route of approach of Heavy vehicles | Diversion Point/End point of plying | Diversion / Suggested route |
|---|---|---|---|
| 1 | Chengicherla, | Opposite Toyota Show | HMDA Bhaghyath layout |

కాప్రా,మేజర్ న్యూస్ : ఉప్పల్ స్టేడియంలో సోమవారం సన్ రైజర్స్ –ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరగుతుండటంతో ట్రాఫిక్ ను మళ్ళించారు. సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్ర 11:50 వరకు ట్రాఫిక్ ఆంక్షలుంటాయని పోలీసులు తెలిపారు. రామంతాపూర్ నుంచి ఉప్పల్ వైపు వెళ్లే వాహనాలు స్ట్రీట్ నంబర్ 8 మీదుగా ఉప్పల్ ఎక్స్ రోడ్ వైపు మళ్లించారు. చెంగిచెర్ల, బోడుప్పల్, పిర్జాదిగూడ నుంచి ఉప్పల్ వచ్చే వాహనాలను హెచ్ఎండీఏ భగాయత్ రోడ్డు మీదుగా నాగోల్ వైపు మళ్లించారు

## వనస్థలిలో శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవం

### మజ్జిగ పంపిణీ చేసిన జై భగీరథ సంఘం సభ్యులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజై భగీరథ సాగర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను వనస్థలిపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ జాతీయ రహదారి పై జై భగీరథ సాగర సంఘం సభ్యులు 5 వేల మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టిడిపి అధ్యక్షులు గద్దె విజయ్‌నేత, సంఘం సభ్యులు శ్రీనివాస్, కోశాధికారి తదితరులు పాల్గొని సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని భగీరథ మహర్షి జయంతి సందర్భంగా బాటసారులు, స్థానికులకు మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత పేర్కొన్నారు.

# భారతదేశంలో ఉంటూ దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారందరిమీద దేశద్రోహం కేసులు నమోదు చేయాలి



**–సి.ఆర్. స్వరూపారాణి**

సిటీ బ్యూరో,మేజర్ న్యూస్: భారతదేశంలో ఉంటూనే, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారందరిమీద దేశద్రోహం కేసులు నమోదు చేయాలని, రాజకీయ, మతం ముసుగులో దేశానికి వ్యతిరేకంగా విమర్శిస్తే, వారందరిని దేశ బహిష్కరణ చేయాలని,లేదా వారందరిని అండమాన్ నికోబార్ దీవుల్లో పడేయాలన్నారు. ఆదివారం విజయనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వరూపారాణి మాట్లాడుతూ పహిల్గామ్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు టూరిస్టులమీద జరిపిన దాడి దేశానికి ఎంతో సిగ్గుచేటని, తమ దేశంలోకివచ్చి,భారతీయులమీదే విచక్షణ రహితంగా కాల్పులు జరపడంలో ఎంతో సహకారం అందిస్తున్న కొందరు కాశ్మీరులమీదకూడ దేశద్రోహం కేసులు నమోదు చేయాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాశ్మీర్‌కు కేంద్ర ప్రభుత్వంనుంచే కాకుండా, టూరిజం పేరిటకూడ లక్షలాది కోట్ల రూపాయలు కాశ్మీర్ రాష్ట్ర అభివృద్ధికోసం కేటాయించినప్పటికి, పాకిస్తాన్ ఉగ్రవాదుల రెచ్చగొట్టే మాటలకు కాశ్మీరులు పడి,తమ బంగారు భవిష్యత్తును చేతులారా పాడుచేస్తున్నారని ఆమె ఆరోపించారు. కాశ్మీర్‌లాంటి అందమైన,సుందరమైన ప్రదేశంలో తుపాకుల,బాంబుల మోతతో దద్దరిల్లి రక్తపాతాన్ని సృష్టించడం ఎంతో శోచనీయమన్నారు. ఉగ్రవాదులు కేవలం మతాన్ని అడ్డంపెట్టుకుని,కాశ్మీరి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని,వాస్తవాలను కాశ్మీరులు అర్థం చేసుకోవడంలేదని,కాశ్మీరులంతా పాక్ ఉగ్రవాదుల వలలో పడకపోతే, కాశ్మీరులందరు ఎంతో ధనవంతులుగా ఉండేవారని ఆమె అభిప్రాయపడ్డారు. పాకిస్తాన్‌కు భారతదేశంమీద ద్వేషం ఉందని,అందుకే కాశ్మీరీ యువకులను మచ్చిక చేసుకుని,కాశ్మీర్‌లో దేశ విద్రోహ చర్యలకు పాల్పడడమేగాక, దేశంలోని పలు నగరాల్లోకూడ హింసాత్మక చర్యలకు పాల్పడుతుందని,మతంకన్న మానవత్వం ఎంతో గొప్పదని,పాకిస్తాన్ మతోన్మాదులకు ఉగ్రవాదంతప్పా,మానవత్వంలేదని,వీరంతా మతం ముసుగులో రాక్షసులుగా మారి,ఎక్కడపడితే,అక్కడ హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని ఆమె చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కాశ్మీర్,రాజస్తాన్,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లోనేగాక, దేశంలోని ప్రధాన నగరాల్లోకూడ అక్రమంగా తిష్టవేసి,స్థానిక యువకులకు మతం పేరిట రెచ్చగొట్టే పాకిస్తాన్ సానుభూతిపరులందరిమీద ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి,వారందరిని అదుపులోకి తీసుకుని,వారిని అండమాన్ దీవుల్లో పడేయాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని,రాష్ట్రాల ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# అవినీతిని ప్రోత్సహిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోండి

## జీహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి. కర్ణన్‌తో ముప్పిడి నవీన్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: అవినీతిని ప్రోత్సహిస్తూ జీహెచ్ ఎంసి ఆదాయానికి భారీగా గండి కొడుతున్న సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జీహెచ్ ఎంసి కమీషనర్ ఆర్.వి. కర్ణన్‌ను దళిత చైతన్యయ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ కోరారు. ఈ మేరకు కమీషనర్ ఆర్.వి. కర్ణన్ ను కలిసి అవినీతి సిబ్బంది, అధికారులపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ముఖ్యంగా సికింద్రాబాద్ జోన్ పరిధిలోని బేగంపేట్, సికింద్రాబాద్ సర్కిల్‌లలో అవినీతికి అంతే లేకుండా పోయిందని.. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో సిబ్బంది అవినీతి కారణంగా ఈ రెండు సర్కిల్లో అక్రమ కట్టడాలు పుట్టగొడుగులు వెలుస్తున్నాయని వివరించారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సీతాఫలమండి, బౌద్ధనగర్, మెట్టుగూడ, తార్నాకతో పాటు బేగంపేట్ సర్కిల్ పరిధిలోని బేగంపేట్, రాంగోపాల్ పేట్, మోండా, బన్సీలాల్ పేట్ డివిజన్‌లలో జీహెచ్ఎంసి అనుమతికి మించి అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే వాటిపై చర్యలు తీసుకొనేందుకు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాల్సిన చైన్‌మెన్ (మున్షి)లు నిర్మాణదారులు వద్ద లంచాలు తీసుకుంటూ కోట్ల గడిస్తున్నారని.. ఇలా జీహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి కొడుతూ వారి సొంత ఆదాయాన్ని పెంచుకుంటున్నారని దీనికి కారణం ఒకే చోట ఏళ్ల తరబడి విధులు నిర్వహించడమేనని కమీషనర్‌కు చెప్పినట్లు ముప్పిడి వివరించారు. అవినీతికి కారణమై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఈ చైన్‌మెన్‌లను వెంటనే స్థానచలనం చేయాలని కమీషనర్ ఆర్వి. కర్ణన్ కోరారు. వెంటనే స్పందించిన కమీషనర్ వారం రోజుల్లో పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటానని చెప్పినట్లు ముప్పిడి చెప్పారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**- చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణంలో నాణ్యత లోపం - ఘటనపై ఎంక్వయిరీ కమిటీ వేసి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి : బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్**

కాప్రా, మేజర్ న్యూస్: చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణంలో నాణ్యత లోపం వల్లే శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి పైకప్పురేకులు ఎగిరి పడ్డాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ అన్నారు.ఈ ఘటనపై ఎంక్వయిరీ కమిటీ వేసి,సంబంధిత కాంట్రాక్టర్ పైచట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అతని లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆదివారం చర్లపల్లి టర్మినల్ సందర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకునేందుకు ప్రయత్నం చేసిన ప్రేమ్ కుమార్ గౌడ్ ను రైల్వే పోలీస్ సిబ్బంది, కాంట్రాక్టర్ అడ్డుకునే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా ఇరువురి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.అనంతరం బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రం ప్రతిష్టాత్మకంగా చర్లపల్లి రైల్వే స్టేషన్ ను నిర్మాణం చేపట్టామని ప్రగల్బాలు పలుకుతున్నారు. ఇది ప్రారంభించి ఆరు నెలలు అవుతుంది. నిన్న కురిసిన చిన్న పాటి వర్షానికే నాణ్యత లోపంతో పైకప్పు కుప్ప కూలిందని ఆరోపించారు. భగవంతుని దయవల్ల ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు, కానీ ఇది ప్రకృతి విపృత్తు? లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా అని తెలియాలంటే,ఎంక్వయిరీ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు.



# పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన తూము శ్రేయాన్



కాప్రా, మేజర్ న్యూస్: ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన తూము శ్రేయాన్ రాష్ట్ర స్థాయిలో తన ప్రతిభను చాటాడు.మొత్తం 600కు గాను 591 మార్కులు సాధించి,భద్రాచలం డివిజన్లో టాపర్ గా నిలిచడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తం గా ప్రశంసలు అందుకున్నాడు.చిన్ననాటి నుంచే చదువుల్లో చురుకుగా ఉండే శ్రేయాన్ సారపాకలోని ప్రగతి స్కూల్ చదువుతున్నాడు.తల్లిదండులు సరిత, శ్రీనివాస్ ల ప్రోత్సాహంతో తనదృఢమైన లక్ష్య సాధన,క్రమశిక్షణతో ఈఅద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్నాడు.విద్యారంగంలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ రాష్ట్రస్థాయిలో రికార్డు స్థాయిలో మార్కులు సాధించడం గ్రామస్థులకు గర్వకారణంగా నిలిచింది. విజయానికి మూలస్తంభాలుగా శ్రేయాన్ యొక్క నిరంతర శ్రమ,పట్టుదల,గురువుల మార్గదర్శనం విశేషంగా పనిచేశాయి.ఈ సందర్భంగా గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు, ప్రగతి స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయవర్గం శ్రేయాన్ ను ఘనంగా అభినందించారు.

# కుల గణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయం

**కులగణనకు మద్దతుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సూర్యరావు**





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం సామాజిక న్యాయానికి, రాజ్యాంగ సమానత్వానికి ఒక మైలు రాయిగా నిలుస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సభ్యులు ఏ.సూర్యారావు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని సందర్భంగా 128వ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ చారి ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమానికి సూర్యరావు హాజరై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సూర్యరావు మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధికి ఇది మార్గదర్శక మలుపుగా నిలుస్తుంది అన్నారు. అదేవిధంగా జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శని కులగనన అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు. కులాల వాస్తవ జనాభా ఆర్థిక పరిస్థితి వారు ఏ ప్రదేశంలో ఉన్నారో తెలుసుకొని ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో సమానత్వానికి ఊతమిచ్చే కులగణన.. ప్రతి వర్గానికీ సముచిత హక్కులు కల్పించేందుకు కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో రాజా సదానంద్, మహిపాల్ రెడ్డి , యం. మణి , శ్రీనివాస్ రెడ్డి , యాది లాల్ , మాణిక్య రెడ్డి , కోడి ఆదిత్య , ఈశ్వర్ రెడ్డి , రాం సాయి , ప్రతాప్ రెడ్డి , రజిత రెడ్డి , శేఖర్ , వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణ భారతి




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సువర్ణ భారతీ గో శాల లో తత్వం చారిటబుల్ ట్రస్ట్, ఆది శంకరాచార్య భక్త సమాజం ఆధ్వర్యం లో ప్రముఖ ప్రవచన కర్త పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు సందేశాత్మక ప్రవచనాలు వీనుల విందుగా సాగాయి. పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ప్రత్యేక అతిథిగా వచ్చి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సత్కారము లో బీజేపీ తెలంగాణ సంస్థాగత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి, తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ , సభ్యులు జగన్నాథం గారు, కొచ్చర్ల కోట రవి ఇతరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్య లో ప్రజలు విచ్చేసి సభ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గరికిపాటి నరసింహారావు మాట్లాడుతూ శంకరాచార్య సమాజం బాగుండాలని చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ ఉండాలని ప్రజలను కోరారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ గరికిపాటి నరసింహారావు ప్రవచనాలను రోజూ వింటానని, ఆయన బోధనలు సమాజానికి మంచి వైపు తీసుకెళ్లేవి అని పేర్కొన్నారు.

## చర్లపల్లి రైల్వే టర్మినల్ కు పది నిముషాలకో బస్సు : డిపో మేనేజర్ కవిత

కాప్రా, మేజర్ న్యూస్: చర్లపల్లి రైల్వే టర్మినల్ నుండి వివిధ దూరప్రాంతాలకు వెళ్ళే నగర వాసుల ప్రయాణ రవాణా సౌకర్యార్థం ప్రతి పది నిముషాలకు ఒక బస్సు నడుపుతున్నట్లు చెంగిచర్ల డిపో మేనేజర్ కె.కవిత వెల్లడించారు.రైళ్ల రాకపోకల వేళలను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఇప్పటి వరకు డిపోకు చెందిన 139 బస్సులు వివిధ రూట్లలో సేవలను అందిస్తుండగా, ప్రస్తుతం మరో 123 బస్సులను అదనంగా కేటాయించామన్నారు. చర్లపల్లి నుండి మల్లాపూర్, హబ్సిగూడ మీదుగా సికింద్రాబాద్కు వెళ్లేందుకు రూట్ బస్సులు ఉదయం 4.20 నుండి రాత్రి 10గంటల వరకు తిరుగుతాయన్నారు. అదేవిధంగా చర్లపల్లి నుండి ఉప్పల్ మీదుగా చార్మినార్ వెళ్లే బస్సులు ఉదయం 5.20 నుండి ప్రారంభమై రాత్రి 8.40గంటల వరకు నడుస్తాయని స్పష్టం చేశారు. చర్లపల్లి నుండి ఈసీఐఎల్ మీదుగా సికింద్రాబాద్ వెళ్లే ఉప్పల్,ఎల్బీ నగర్ మీదుగా మెహిదీ పట్నం వెళ్లే బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు.ప్రయాణీకులు గమనించి బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

# దాసరి టాలివుడ్ ఫిలిమ్ ఫెస్టివాల్ అవార్డ్స్ 2025



రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ : మే 4న దర్శకరత్న డా. దాసరి నారాయణరావు జయంతిని తెలుగు చిత్ర పరిశ్రమ డైరెక్టర్స్ డేగా సెలబ్రేట్ చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్స్ అసోసియేషన్, రెయిన్బో చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ సంయుక్తంగా టాలీవుడ్ ఫిల్మ్ ఫెస్టివల్ని ఆదివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించింది. ఈ ఫిల్మ్ ఫెస్టివల్లో పలు షార్ట్ ఫిల్మ్, ఫ్యూచర్ ఫిల్మ్ పోటీలో పాల్గొనగా, 15 షార్ట్ ఫిల్మ్, 3 ఫ్యూచర్ ఫిల్మ్, 1 మినీ మూవీ వివిధ విభాగాల్లో అవార్డులకు ఎంపికయ్యాయి. ఈ ఫిల్మ్ ఫెస్టివల్కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన దర్శకులు ముప్పలనేని శివ, వి. సముద్ర, నిర్మాతలు నాగులపల్లి పద్మిని, వి. మురళీధర్, రిటైర్డ్ తహసీల్దార్ బిక్కవల్లి సత్యానందం, రిటైర్డ్ జడ్జి మలయాద్రి, నటులు లోహిత్ కుమార్ అవార్డుగ్రహీతలకు మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా టాలీవుడ్ క్రియేటివ్ డైరెకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. మెహన్ మాట్లాడుతూ దాసరిగారు ఎందరో ప్రతిభావంతులను ప్రోత్సహించారు. ఆయన జయంతి సందర్భంగా క్రియేటివ్ ఫీల్డ్లో ఉన్న కొత్త తరాన్ని ఎంకరేజ్ చేయలానే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించాం. ఈ కార్యక్రమంలో ఎంతోమంది యంగ్ డైరెక్టర్స్ ఉత్సాహంగా పాల్గొని, వారి ప్రతిభను చాటుకున్నారు. ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి నివేదిత యాంకర్గా వ్యవహరించారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అభివృఎద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా నిరంతరం కృఎషి చేస్తున్నామని, ప్రజా అవసరాలకు తగ్గట్టు మౌలిక వసతులు కల్పిస్తూ, అన్ని రంగాలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 125 గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్ -1లో 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కుత్బుల్లాపూర్ ను అభివృఎద్ధి పరుస్తున్నామని, అభివృఎద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్, వహీద్, దూలప్ప, బోయిని మహేష్, శివ నాయక్, ప్రసాద్, ఉషోదయ కాలనీ - 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.వి.ఎస్ సురేంద్రనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్ బాబు, కోశాధికారి నరసింహ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, సలహాదారు బాల్ రెడ్డి, గురుప్రసాద్ రావు, కాలనీ వాసులు రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లోని సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ ఏకే మురు గేష్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని పలు కాలనీల ప్రజలు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్ఎండిసి కాలనీలో బాక్స్ డ్రైన్, సిసి రోడ్లు, డ్రైనేజీ, తాళ్లబస్తీలో బోర్ వెల్స్ రిపేర్, భూగ ర్భ డ్రైనేజీ ఆధునీకరణ, ప్రొఫెసర్ జయ శం కర్ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మా ణం, లోతట్టు ప్రదేశాల్లో వర్షపు నీరు రాకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని, ప్రశాం త్ నగర్ కాలనీలో బీటి రోడ్లు, చింతల్ బస్తీ లో బోర్ రిపేరు, త్రాగునీరు, సత్తిరెడ్డి నగర్ కాలనీలో బాక్స్ డ్రైనేజీ, బోరు రిపేర్, బీజేఆర్ నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, బోర్ల మరమ్మతు, డ్రైనేజీ, రోడ్లు, దుర్గానగర్ కాలనీ లో డ్రైనేజీ, మాన్ హోల్స్, వసంతపురి కాల నీలో డ్రైనేజీ, ఓపెన్ డ్రైనేజీ పై స్లాబ్, దుర్గా నగర్ దొడ్లబస్తీలోని కమ్యూనిటీ హాల్ ను పునరుద్ధరించాలని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకన్న, శ్రీనివాస్, బాబు, లక్ష్మి, రంగమ్మ, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## -మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్: అర్హులైన ప్రతిఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.అమీర్ పేట డివిజనులోని బాపూనగర్ కు చెందిన కల్లీబాయి చికిత్సకు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.2.25లక్షలు మంజూరు అయ్యాయి. అందుకు సంబంధించిన ఎల్ఓసీ పత్రాన్ని ఆమె కుమారుడికి ఎమ్మెల్యే ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గానికి చెందిన పేదలకు తానెల్లప్పుడూ అండగా ఉంటానన్నారు.ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా చూస్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంత రావు,నాయకులు అశోక్ యాదవ్, సంతోష్ మణికుమార్,గోపిలాల్ చౌహాన్, హరిసింగ్, కూతురు నర్సింహ, బలరాం తదితరులున్నారు.

# పాకిస్తాన్ ప్రజలను తిరిగి పంపేయాలి

- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు చొరవ చూపాలి
- కాంగ్రెస్ ప్రభుత్వాల తీరు సిగ్గుచేటు
- బిజెపి నేత ఉమా మహేందర్




చార్మినార్, మేజర్ న్యూస్: పాకిస్తాన్ పౌరుల మీసాలు రద్దు చేసి వారిని వారి దేశానికి పంపించేందుకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు చొరవ చూపడం లేదని బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్ విమర్శించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉన్న పాకిస్తాన్ పౌరుల వీసాలు రద్దుచేసి వారిని తిరిగి పంపించేందుకు చర్యలు తీసుకుంటుంటే, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు మాత్రం చొరవ చూపడం లేదని ఉమా మహేందర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల తీరుకు నిరసనగా ఆదివారం నాడు హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్ నుంచి గుల్జార్ హౌస్ వరకు బిజెపి ఆధ్వర్యంలో నిరసన మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమ మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ కర్ణాటక వంటి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కూడా పాకిస్తాన్ పౌరుల వీసాలు రద్దుచేసి వెంటనే వారిని తిరిగి పంపించేయాలని ఉమా మహేందర్ డిమాండ్ చేశారు. లీగల్ గా ఇల్లీగల్ గా ఉన్న వారందరిని తిరిగి వారి దేశానికి పంపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు చొరచూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో తెలంగాణ కర్ణాటక ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. దేశభద్రత నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని అన్ని రాష్ట్రాలు స్వాగతిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు అమలు చేయకపోవడం శోచనీయమని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ తీరు మార్చుకొని దేశభద్రతకు పాటుపడేలా వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నాచారంలో కోళ్ల పందాలు

## నిందితుని అరెస్ట్ చేసిన నాచారం పోలీసులు

ఉప్పల్ ప్రతినిధిమేజర్ న్యూస్ : నాచారం కోళ్ల పందాలు నిందితులను అరెస్ట్ చేసినా సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది .. నాచారం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య కథనం మేరకు నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌడిన్యా నగర్ లో గుండు సైదులు విజయ డైరీలో విధులు నిర్వహిస్తున్నాడు తనతోపాటు లక్ష్మణ్, అశోక్ మానుయేల్ హోరో కోటేశ్వరరావు బత్తుల ప్రసాద్ కోళ్ల కొన్ని నాళ్ళుగా కోడి పందాలు నిర్వహిస్తున్నారని పక్క సమాచారంతో నాచారం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య నేతృఎత్వంలో దాడులు నిర్వహించారు... నిందితుల దగ్గర నుండి రూ.41250తో పాటు 6 మొబైల్ ఫోన్లను ఆరు కోడి కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు . కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి కోడిపందాలు నిర్వహించినందుకు కేసు నమోదు చేసినట్లు నాచారం ఇన్స్పెక్టర్ రుత్విక్ కుమార్ తెలిపారు.

## వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన



కొంపల్లి మేజర్ న్యూస్ : కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరిలో నిర్వహించిన సంజీవని ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆయువును, ఆరోగ్యాన్ని పెంపొందించే ఆంజనేయ స్వామి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కిరణ్, చింతల దేవేందర్, లక్ష్మణ్, జీవన్ రెడ్డి, జయభేరి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గిరిబాబు, వాసుదేవ రెడ్డి, సాగర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మన్మోహన్ పాండే, శేఖర్, సీతారామ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి




గండిపేట్ మేజర్ న్యూస్ (మే 04) రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ను ఆదివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి. ఎమ్మెల్యే ని రాజేందర్ రెడ్డి కలవడంతో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ని ఆప్యాయంగా పలకరించి పాత విషయాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం కార్పొరేషన్ లోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా. ఆయన వెంటనే స్పందించి ప్రజలకు మౌలిక వసతులను కల్పించడంలో వెనుకంచ వేసేది లేదని రాజేందర్ రెడ్డితో కలిసి సమస్యలను పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను రాజేందర్ రెడ్డి వర్గీయులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి జె ఎం సి మాజీ కార్పొరేటర్ లు సంతోషి రాజి రెడ్డి , చంద్ర శేఖర్ , 16వ వార్డు ఇంచార్జి షాపురం టింకు రెడ్డి , కాంగ్రెస్ పార్టీఏ బ్లాక్ దప్పు నవీన్ కుమార్ , హైదర్షాకోట్ అధ్యక్షుడు నర్సింగరావు , మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్ , మాజీ వార్డు మెంబర్ రవికాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ , లక్ష్మ రెడ్డి , యాది రెడ్డి , పి. వెంకట్ రెడ్డి ,కుమార్ యాదవ్ , రాజేష్ బాబు , ఎం. వెంకట్ రెడ్డి పరిసర కాలనీల అధ్యక్షులు, కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరంగా సీఎంఆర్ఎఫ్ : ఏఎంసి డైరక్టర్ భాస్కర్ గౌడ్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 04): రాష్ట్రంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) వరంగా మారిందని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ చెదురువెల్లి భాస్కర్‌గౌడ్ అన్నారు. ఆదివారం కేశంపేట మండలంలోని నిడదవెల్లి గ్రామానికి చెందిన బండ వెంకటమ్మకు మంజూరైన రు.33 వేల విలువైన సీఎంఆర్ఎస్ చెక్కును లబ్దిదారురాలి కుమారుడు శివతేజకు ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన పేదలకు ఆర్దిక బారం పడ కుండా సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి సీఎంఆర్ఎఫ్ పథకం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవెల్లి గ్రామ కాంగ్రెస పార్టీ అద్యక్షుడు కొత్త శ్రీశైలం, ఉపాద్యాక్షుడు ఖాజాపాషా, నాయకులు దిద్దెల జంగయ్య, దిద్దెల ముత్యాలు, బడక మల్లయ్య, రాజేందర్, రామకృష్ణ, బద్దు నాయక్, కోడూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 5నుంచి జూన్ 13వరకు రైతు అవగాహన సదస్సు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 4) ః రైతులకు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వస్తున్న నూతన సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించేందుకు మే 5నుండి జూన్ 13వరకు ప్రొ.జయశంకర్ విశ్వవిద్యాలయం, వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కల్పించ నున్నట్లు మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వానాకాలం ప్రారంభంలోనే రైతులకు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు, యూరియా వాడకం, తగ్గించడం, అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలు, విత్తనాలను విత్తేముందు చికిత్స చేయడం, సాగునీటి సద్వినియోగం, భూగర్భ జలాల పరిరక్షణ, చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, జీవసారాన్ని పెంచి నేల ఆరోగ్యాన్ని పునరుద్దరించడం, అన్ని వ్యవసాయ ఇన్‌పుట్ల కొనుగోళ్లకు చెల్లించిన రశీదులను భద్రపర్చుకోవడం, పోషకాల శోషణను మెరుగుపర్చేందుకు జీవ ఎరువుల వినియోగం, పంట అవశేషాలను యాంత్రీకరణ ద్వారా నిర్వహించడంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమాలకు వ్యవసాయ పరిశోధన ప్రధాన శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు హాజరవుతారని తెలిపారు.

ఆయా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు....

మండలంలోని ఆయా గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి అవగాహన కార్యక్రమాలు ఉంటాయని, మే6న చన్‌వెల్లి, 8న గొల్లపల్లి, కుమ్మెర, 16న ఈర్లపల్లి, రావులపల్లి ఖుర్దు, 23న ఆలూర్, 26న అల్లవాడ, 27న గుండాల, 30న కౌకుంట్ల, జూన్ 3న కందవాడ, 4న ముడిమ్యాల, 6న ఇబ్రహీంపల్లి, ఖానాపూర్, 9న ఊరెళ్ల, 10న దేవునిఎర్రవల్లి, 16న పామెన, చేవెళ్ల గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఉంటాయని మండల వ్యవసాయాధికారి తెలిపారు.

## ఎస్‌బి పల్లిలో బీరప్ప జాతరకు పోటెత్తిన భక్తజనం





కొత్తూర్, మేజర్‌న్యూస్ (మే 04): కొత్తూర్ మండలం ఎస్‌బిపల్లి గ్రామంలో కొనసాగుతున్న బీరప్ప స్వామి జాతరకు భక్తజనం పోటెత్తింది. జిల్లా నలుమూలల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తుల సందడితో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నది. ఈసందర్భంగా భక్తులు, నాయకులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. బీరప్ప స్వామి నామస్మరణతో ఎస్‌బిపల్లి పరిసరాలు మారుమోగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం బలి కార్యక్రమం ఉంటుందని ఆలయ ధర్మకర్త ఎమ్మె సత్యనారాయణకురుమ తెలిపారు.

## కాంగ్రెస్ నేత కొండల్‌రెడ్డికి అభ్యుధయభారత్ ఫౌండేషన్ చైర్మన్ పరామర్శ



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 04): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి తండ్రి సూధిని నర్సింహ్మారెడ్డి ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు ఆదివారం మార్కెట్‌కమిటి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసున విష్ణునేత, ఎన్ఎస్‌యుఐ నేత మారెపల్లి శివగౌడ్, ఆర్కపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల యాదయ్య తదితరులతో కలిసి అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి దివంగత నర్సింహ్మారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కొండల్‌రెడ్డి కుటుంబీకులను పరామర్శించారు. నివాళులర్పించినవారిలో ఎస్.పి.ఆర్ వెంట స్థానిక నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## బల్దియా సర్కిల్-17-18లోగల స్పోర్ట్స్ గ్రౌండ్లను పర్యవేక్షించిన ఖైరతాబాద్ జోన్ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహీనా బేగం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఖైరతాబాద్ జోన్ పరిధిలోగల బల్దియా స్పోర్ట్స్ గ్రౌండ్లలో సమ్మర్ క్యాంపును మరింత దిగ్విజయంగా నిర్వహించేందుకుగాను జోన్ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహీనాబేగం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం ఆమె ప్రత్యేకంగా బల్దియా సర్కిల్ నెం.17 అండ్ 18 పరిధిలోగల ఖాళీ గ్రౌండ్లను సందర్శించి, ఏవిధంగా ఆ గ్రౌండ్లను సమ్మర్ క్యాంపుకు వినియోగించాలో,సంబంధిత గ్రౌండ్ల ఇన్‌ఛార్జీలతో ప్రత్యేకంగా చర్చించి,తగిన ప్రతిపాదనలు తయారుచేసి, ఖాళీగానున్న గ్రౌండ్లను పూర్తి స్థాయిలో స్థానిక క్రీడాకారులు,ఆటగాళ్లు,వృద్ధులు,యువకులు వినియోగించేందుకు తగిన మరమ్మతు పనులు చేపట్టే దిశగా రహీనాబేగం తనవంతు కృషి చేస్తున్నారు. గతంలోకంటే,ఈసారి జరిగే సమ్మర్ క్యాంపును అసిస్టెంట్ డైరెక్టర్ రహీనా బేగం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, సమ్మర్ క్యాంపును విజయవంతంగా నిర్వహించే దిశగా పాటుపడుతన్నారు.

## సికింద్రాబాద్‌లో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులపై నిఘా పెంచండి..

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందించిన బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ భాస్కర్ గిరి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్రదాడి ఘటన తరువాత దేశ భద్రత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో యావత్ భారతదేశంలో చే ప డు తు న్న టు వ ంటి తనిఖీల్లో భాగంగా మన నగరంలో ఉగ్రవాదులు పాకిస్థాన్, బంగ్లాదేశ్, రోమింగ్యాలు, మయన్మార్‌కు చెందిన పౌరులు సికింద్రాబాద్‌లో చాలా మంది అక్రమంగా నివసిస్తున్నారని, వారిని వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ ఎ.యస్. భాస్కర్ గిరి, కేంద్రమంత్రివర్యులు శ్రీ జి. కిషన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. గాలింపు చర్యలు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గల ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తీవ్రతరం చేయాలని పోలీసు కమీషనర్‌తో పాటు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కేంద్రమంత్రి మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు స్థానికులు భయపడకుండా అధికారులకు సహకరించాలని ధైర్యం చెప్పారు.

## పేదింటి మైనార్టీ ఆడబిడ్డ వివాహానికి రూ. 21వేల ఆర్థిక సహాయం

★జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికతోడ్పాటునిచ్చిన ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 04): కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామానికి చెందిన పేదింటి మైనార్టీ కుటుంబానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆఆధ్వర్యంలో ఆదివారం 21వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో కలిసి మక్తమాధారం గ్రామానికి చెందిన ఎం.డి కైమ్ జెల్‌బి దంపతుల కూతురు రిజ్వానా బేగం వివాహానికి హాజరై ఆర్థిక తోడ్పాటుగా 21వేల రూపాయల నగదును అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్ల వివాహానికి మేనమామగా తానున్నానని భరోసా కల్పించారు. మండల వ్యాప్తంగా ఏ పేదింట్లో వివాహం జరిగినా తన ట్రస్టు ద్వారా ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, ఉప సర్పంచ్ గణేష్, నాయకులు సత్యనారాయణగౌడ్, జాహంగిర్ , బిక్షపతి, చందు, చెన్నయ్య పాల్గొన్నారు

## ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఉత్సవాలు

బాలాపూర్ మేజర్ న్యూస్(మే 04):ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం పురస్కరించుకొని టి పి యు ఎస్ రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ భీమ్లా నాయక్ ఆధ్వర్యంలో బాలాపూర్ మండలంలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా రిపోర్టర్లకు శాలువాలతో సత్కరించి మెమెంటోళ్ళతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి పి యు ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అజయ్ కార్తీక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి అందజేయడంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా రిపోర్టర్లు ఎంతో పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రిపోర్టర్ అనే వ్యక్తి లేకపోతే ప్రజల సమస్యలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఎవరికీ తెలియని వారిని పత్రిక స్వేచ్ఛ దినోత్సవం రోజున సన్మానించుకోవటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ కమిటీ సభ్యులు మీర్ పేట్ ఎస్సార్ డీజీ స్కూల్ కరస్పాండెంట్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.